

www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 19 నవంబర్ 2022





టిఆర్ఆర్‌లో విద్యార్థులకు అవగాహన


మాట్లాడుతున్న రిటైర్డ్ ప్రిన్సిపల్

ప్రజాశక్తి -కందుకూరు: టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం స్టూడెంట్ ఇండక్షన్ ప్రోగ్రాం జరిగింది. ఇందులో భాగంగా కళాశాలలో విద్యార్థులు ప్రవర్తించాల్సిన తీరుతెన్నులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. రవి కుమార్ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిటైర్డ్ ప్రిన్సిపల్ ఇప్పగుంట మాధవ రావు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. తెలుగు భాషా ఔన్నత్యాన్ని తెలియజేశారు. కార్యక్రమంలో కె.ఆర్. కరుణ కుమార్, డాక్టర్ కె.సుజాత,షేక్ షానాజ్ బేగం, మొదటి సంవత్సరం విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.


తొలి 'ప్రయివేటు' ప్రయోగం సక్సెస్..!

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ప్రయివేటు భాగస్వామితో కలిసి పనిచేసింది. ఇప్పటి వరకు రాకెట్ ప్రయోగాలను ఇస్రో సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్) నుంచి విజయవంతంగా నిర్వహించింది. తొలిసారిగా ప్రయివేటు రాకెట్‌ను ఇక్కడ నుంచి విజయవంతంగా ప్రయోగించారు. అన్ని కేంద్ర ప్రభుత్వ సంస్థలవలే ఇస్రో భారత అంతరిక్ష ప్రయోగాలలో నూతన శకానికి నాంది పలికింది.తిరుపతి జిల్లాలోని సతీష్‌ధావన్ స్పేస్ సెంటర్ (షార్) నుంచి శుక్రవారం ఉదయం 11.30 గంటలకు నింగిలోకి విజయ వంతంగా ప్రవేశపెట్టనున్నారు. కేంద్ర సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.


విజయ కేతనం చూపుతున్న శాస్త్రవేత్తలు

◆11.30 గంటలకు షార్ నుంచి నింగిలోకి
◆ఇస్రో, ప్రయివేటు సంస్థలు కలిసి ముందుకు
◆ఇది మోడీ కల- కేంద్రమంత్రి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి
భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) సహకారంతో ప్రయివేటు సంస్థ తన రాకెట్‌ను అంతరిక్షంలో ప్రవేశపెట్టింది. శుక్రవారం ఉదయం 11.30 గంటలకు ఈ ప్రయోగం జరిగింది. కేంద్ర మంత్రితోపాటు, ఇస్రో శాస్త్రవేత్తలు, సిబ్బంది, స్కైరూట్ ఏరో స్పేస్ శాస్త్రవేత్తలు, సిబ్బందితో మాస్టర్ కంట్రోల్ రూం నిండిపోయింది. మీడియా ప్రతినిధులు సాక్షిగా ప్రయోగం సాగింది. స్టాపాన్ మోటర్లు లేకపోవడంతో చడిచప్పుడు లేకుండా మిషన్ కంట్రోల్ రూమ్ నుంచి సిగ్నల్ రావడంతోనే మబ్బుల మాటున మెల్లగా ఆకాశం వైపు విక్రమ్ –ఎస్ రాకెట్ పరుగులు తీసింది. క్షణాల్లో కనిపించకుండా, మీడియా కంటపడకుండా నింగిలోకి చేరింది. నాలుగు నిమిషాల అనంతరం భూమికి 89.5 కిలో మీటర్లు ఎత్తులోకి వెళ్లి, 130 కిలో మీటర్ల దూరంలో సముద్రంలో పడిపోయింది. కేవలం నాలుగు నిమిషాలు మాత్రమే ప్రయోగం జరిగింది. ఈ సమయంలో వాతావరణ పరిస్థితులను రాకెట్ అధ్యయనం చేసినట్లు శాస్త్రవేత్తలు చెప్పారు. ఇది కేవలం ప్రారంభం మాత్రమేనని, అందుకే దీనికి 'న్యూ ప్రారంభం' అని పేరు పెట్టామని ప్రకటించారు. ఒప్పందంలో భాగంగా హైదరాబాదుకు చెందిన ప్రయివేటు స్కైరూట్ ఏరో స్పేస్ సంస్థ రాకెట్‌ను రూపొందించింది. (విక్రమ్–ఎస్) పేరు పెట్టారు. సింగిల్ స్టేజ్ సబ్-ఆర్బిటల్ లాంచ్ వెహికల్ ఇది. మూడు పేలోడ్‌లను అంతరిక్షంలోకి తీసుకెళ్లింది. దేశంలో తొలిసారిగా రెండేళ్ల క్రితమే ప్రవేటు సంస్థలు ఈ రంగంలో అనుమతులు తీసుకున్నారు. అప్పటినుంచి అనేక ప్రయివేటు రంగ సంస్థలు ప్రయోగానికి ప్రయత్నాలు చేశాయి. సుమారు 150 ప్రయివేటు స్పేస్ ఏజెన్సీలు దరఖాస్తులు చేసుకున్నాయి. ఇందులో 15 మాత్రమే ఎంఒయు కుదుర్చుకున్నాయి. నాలుగు మాత్రమే అర్హత సాధించాయి. మూడు ఉప గ్రహాలు సక్సెస్ అయ్యాయని ఇస్రో అధికారులు చెప్పారు. తక్కువ ఖర్చుతో తక్కువ సమయంలో రాకెట్‌ను రూపొందించినట్లు ఆ స్కైరూట్ ఏరో స్పేస్ ఛైర్మన్ పవన్ గోయంక్ తెలిపింది. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఇన్-స్పాక్ (ఇండియన్ నేషనల్ స్పేస్ ప్రమోషన్ అండ్ ఆథరైజేషన్ సెంటర్) సంస్థ నుంచి వచ్చిన సహకారంతోనే ఈ ప్రయోగం జరిగిందన్నారు. ఈ ప్రయోగ సమయంలో ఇస్రో ఛైర్మన్ డాక్టర్ సోమనాథ్, స్పేస్ డైరెక్టర్ అజయ్ జ్యోతి, షార్ డైరెక్టర్ రాజారాజన్, ప్రయోగంలో కీలకవ్యక్తులు స్కైరూట్ డైరెక్టర్లు భరత్ కుమార్, పవన్ చంద్ తదితరులు పాల్గొన్నారు.



ఈ క్రాప్, ఈ కెవైసి పూర్తి చేయాలి


మాట్లాడుతున్న అధికారి

ప్రజాశక్తి-నెల్లూరు
జిల్లాలోని రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించి నూటికి నూరు శాతం ఈ క్రాప్ బుకింగ్, ఈకెవైసి ప్రక్రియను పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్ బాబు రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్ బాబు రెడ్డి అధ్యక్షతవహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ క్రాప్ బుకింగ్, ఈకెవైసి చేసుకుంటేనే ప్రభుత్వం ద్వారా అందించే పథకాలు రైతులు పొందగలరన్నారు. ఈ విషయం పై జిల్లాలోని రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించి జిల్లాలో ఈ క్రాప్ బుకింగ్, ఈకెవైసి ప్రక్రియను నూటికి నూరు శాతం పూర్తి చేసి రైతులు నష్టపోకుండా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సూచించారు. ఉద్యాన పంటలకు సంబంధించి మైక్రో ఇరిగేషన్ కింద ప్రభుత్వం సబ్సిడీ తో అవసరమైన పరికరాలు, సాంకేతిక సలహాలను ఆర్.బి.కె. స్థాయిలో ఇవ్వడం జరుగుచున్నదని, రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవా లన్నారు. రానున్న సీజన్లో ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు ఇబ్బంది పడకుండా అధికారులు ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాలో తోట బడి, పొలం బడి కార్యక్రమాలు విస్తృతంగా జరుగు చున్నాయని, రైతులు ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకో వా లన్నారు. అనం తరం జాయింట్ కలెక్టర్ కూర్మ నాథ్ మాట్లాడుతూ, రైతులు నష్టపోకుండా పండించిన పంటకు గిట్టు బాటు ధర కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం అన్నీ చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. . సమావేశంలో ఇన్‌ఛార్జి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివన్నా

సచివాలయం ఎదుట సిపిఎం ధర్నా


నినాదాలు చేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు: స్థానిక 17 డివిజన్ పరిధిలో దాదాపు 40 సంవత్సరాల నుంచి నివాసం ఉంటున్న చాపల ఉమా అనే మహిళకు రేషన్ కార్డు, ప్రభుత్వం అందజేస్తున్న పెన్షన్‌ను అందజేయాలంటూ స్థానిక సిపిఎం నాయకులు సచివాలయం ఎదుట ఆందోళన కార్యక్రమం చేపట్టారు.శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో 17వ డివిజన్ సిపిఎం శాఖ కార్యదర్శి కట్టా సతీష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రూ.200లు పెన్షన్‌గా అందజేస్తున్న నాటి నుంచి తీసుకుంటున్న ఈ మహిళకు సాంకేతిక కారణాలను చూపిస్తూ రేషన్ కార్డు రద్దు చేయడం, పెన్షన్ నిలిపివేయడం దారుణమన్నారు. నగరంలో ఎంతో మంది అనర్హులైన వారందరికీ రేషన్ కార్డులు న్నాయని తెలిపారు. అర్హురాలైన చాపల ఉమా అను మహిళకు గడిచిన రెండు సంవత్సరాల నుంచి తనకు అన్యాయం జరిగిందన్నారు. వాస్త వాలను పరిశీలించి తనకు న్యాయం చేయాలని సచివాల యం చుట్టూ తిరిగినా ఫలితం కానరావడం లేదన్నారు. సిపిఎం నాయకులు సచివాల సిబ్బందిని నిలదీశారు. దీంతో సచివాలయ సిబ్బంది స్పందిస్తూ డిసెంబర్ జనవరి కల్లా కార్డు అలాగే పెన్షన్ ఇప్పిచ్చే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

ఇస్రో,ప్రయివేటు సంస్థలు కలిసి పనిచేస్తాయి..
ఇది మోడీ సంకల్పం
కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి
సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులు, అవసరాల కోసం ఇస్రో ప్రవేటుసంస్థలతో కలిసి రానున్న రోజుల్లో పనిచేస్తుందని కేంద్ర సాంకేతికశాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. దేశంలో తొలిసారి ప్రయివేటు రాకెట్ ప్రయోగాన్ని శుక్రవారం షార్‌లోని మాస్టర్ కంట్రోల్ నుంచి వీక్షించారు. అనంతరం మీడియా సెంటర్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ 1967 నవంబర్ 21 షార్ నుంచి తొలి రాకెట్‌ను ఇస్రో ప్రయోగించిందని, ఇప్పుడు 2022 నవంబర్ 18న షార్ నుంచి ప్రయివేటు రాకెట్ ప్రయోగం చేశామన్నారు ప్రధాని మోడీ కల ఇదేనని, ప్రభుత్వ, ప్రయివేటు రంగ సంస్థలు కలిసి పనిచేస్తేనే అభివృద్ధి జరుగుతుందన్నారు. షార్ నుంచి ప్రయివేటు కంపెనీలు రాకెట్ ప్రయోగానికి అన్ని వసతులు కల్పిస్తామని, ఉన్న వసతులు ఉపయోగించుకున్నా, కొత్తవి కావాలన్నా కేంద్ర ప్రభుత్వ సమకూర్చుతుందన్నారు. ప్రభుత్వ, ప్రయివేటు రంగంలో కొత్త శకం ప్రారంభమైందన్నారు. ప్రయివేటు రంగంలో ఏరో స్పేస్ సంస్థలు 150 వరకు ఉన్నాయన్నారు. ఇక్కడ ప్రయోగం చేయడానికి అందరూ దరఖాస్తు చేసుకున్నారని, అందులో 15 కంపెనీలు మాత్రమే ఎంఒయులు కుదుర్చుకున్నాయని తెలిపారు. అటామిక్ ఏనర్జీని ప్రయివేటీకరించను న్నామన్నారు. వచ్చే ఏడాది షార్ నుంచి చంద్రయాన్, గగన్‌యాన్ ప్రయోగాలుం టాయన్నారు. స్కైరూట్ సంస్థ ప్రతినిధులు భరత్‌కుమార్, వపన్‌లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఇది ప్రారంభం మాత్రమేనని, భవిష్యత్తులో ప్రయివేటు ప్రయోగాలు అనేకం నిర్వహిస్తామని తెలిపారు. ప్రభుత్వ, ప్రయివేటు రంగంలోని శాస్త్రసాంకేతిక రంగం మరింత అభివృద్ధి చెందుతుందని మంత్రి ప్రకటించారు.

అధ్వానంగా రోడ్లు

ప్రజాశక్తి-కందుకూరు
కందుకూరు ప్రాంతంలో రోడ్లు మరింత అధ్వానంగా తయారయ్యాయి. అడు గు కొక గుంత... గజానికి ఒక గోతి... అనే విధంగా దర్పరంగా మారి రాకపోకలకు ఏమాత్రం పనికిరాని విధంగా ఉన్నాయి. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పగ్గాలు చేపట్టిన తర్వాత రోడ్ల మరమ్మతుల గురించి పట్టించుకోకపోవడంతో అధ్వానంగా మారాయి. రోడ్లపై ఒక్కసారి వాహనం తిరిగింది అంటే రిపేరుకు గురికాక తప్పడం లేదు. వేలాది రూపాయలు వాహన యజమాని వదిలించుకోవాల్సి వస్తుంది. ముఖ్యంగా కందుకూరు విక్కరాలపేట్ రోడ్డు ఆశాంతం గోతుల మయంగా మారింది. రాకపోకలకు ఏమాత్రం వీలుగాని రీతిలో ఉంది. కందుకూరు–విప్పగుంట రోడ్డు పరిస్థితి మరింత అధ్వానంగా ఉంది. ఈ రెండు రోడ్లు పట్టణంలోనే ఉండటం విశేషం. పట్టణమంటే అందమైన రోడ్లు ఉంటాయనే దానికి భిన్నంగా విక్కిరాలపేట, విప్పగుంట రోడ్లు ఉన్నాయి. ఈ రహదారులపై తిరిగే ప్రతి ఒక్కరూ ప్రభుత్వానికి శాపనార్థాలు పెడుతున్నారు. సంవత్సరాల తరబడి రోడ్లు బాగు చేయకపోవడంపై ప్రజలు నిరసన వ్యక్తం చేస్తున్నారు.



దగాపడ్డ రైతులు

ప్రజాశక్తి-గుడ్లూరు
గుడ్లూరుకి చెందిన కొందరు రైతులు మిరప నారు కొనుగోలు చేయుటకు పోయి దగా పడ్డ సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. సుమారు నాలుగు లక్షల పైగా నష్టపోయిన రైతులు మోసం చేసిన విత్తనాల కంపెనీలపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో వెలుగులోకి వచ్చింది. ద్వారా మిరపనారు కొనుగోలు చేయడానికి గుంటూరుకి చెందిన ఒక కంపెనీ యాజమాన్యానికి డబ్బు చెల్లించారు. గుడ్లూరుకి చెందిన 15 మంది రైతులు మిరప నారు కోసం గుంటూరు చేరుకొని మిగతా డబ్బులు చెల్లించి గుడ్లూరు తీసుకొని వచ్చారు. ఆ మొక్కలు పొలంలో నాటారు. ఒక మొక్క కూడా బతకక పోవడంతో యాజమాన్యాన్ని నిలదీశారు. సంస్థకు చెందిన వారు ఏజెంట్లు పరారు కావడంతో పూర్తిగా నష్టపోయినట్లు ఏజెంట్లు చేతిలో మోసపోయిన రైతులు గుడ్లూరు చేరుకొని పోలీసులకు ఫిర్యాదు చేశారు. మిరప నారు మొక్కల కోసం ఒక్కొక్క రైతు 20వేల రూపాయలు జై కిసాన్ సీడ్స్ కొనేవారికి అడ్వాన్సుగా చెల్లించారు. కల్తీ మొక్కలుగా తేలడంతో వారు న్యాయం చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. చౌటురి కష్ణయ్య, శ్రీనివాసులు, రామాల గోపాల్ రెడ్డి, వాళంరెడ్డి వెంకట్ రెడ్డి, దమ వెంకట నరసింహం, చుండూరి శ్రీనివాసులు, చెన్నారెడ్డి మహేష్, దండే నాగమణి, రామాల రామయ్య , జే ప్రభాకర్ రాజు తదితరులు బాధితులు జాబితాలో ఉన్నారు.

రైతులకు అవగాహన

ప్రజాశక్తి -కందుకూరు
కందుకూరు 26వ పొగాకు వేలం కేంద్రం పరిధిలోని వేంపాడు గ్రామంలో పొగాకు పంట నియంత్రణ, ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు శుక్రవారం అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వేలం నిర్వహణ అధికారి చైన్ రామ్ మీనా మాట్లాడుతూ రైతులు బ్యారన్‌లు, పంట పొలాలు అధిక ధరకు తీసుకోవద్దని సూచించారు. గత సంవత్సరం పొగాకు మార్కెట్‌ను దష్టిలో ఉంచుకొని అధికంగా పండించి నష్టాలు పాలు కావద్దని హెచ్చరించారు. ఐటిసి క్రాఫ్ డెవలప్మెంట్ మేనేజర్ సునీల్ కుమార్ మాట్లాడుతూ పొగాకు బోర్డు అనుమతి మేరకే తేలిక నేలల్లో 7.25 ఎకరాలలో 3650 కేజీలు, నల్ల రేగడ నెలలు కలిగిన రైతులు 4.75 ఎకరాలలో 3550 కేజీలు అనుమతి ఇచ్చారని తెలిపారు. జిపిఐ క్రాప్ డెవలప్మెంట్ మేనేజర్ వి.శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రత్యామ్నాయ పంటలు సెనగ, మిరప,కంది వంటివి వేసుకోవాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్లు జి.ఉపేంద్ర, ఎం. వెంకట్రావు, పొగాకు బోర్డు,ఐటిసి సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి -కందుకూరు
జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో కందుకూరు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగిన చెకుముకి టాలెంట్ టెస్టులో స్థానిక బిఆర్ ఆక్స్ఫర్డ్ ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపారని పాఠశాల చైర్మన్ ఉన్నం భాస్కరరావు తెలిపారు. విష్ణు ప్రియ, స్మతి, షన్విత్ హాసిని విజయం సాధించారని తెలిపారు. జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు తెలిపారు. పోటీలు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.అనురాధ టాలెంట్ టెస్ట్ కన్వీనర్ చిత్తూరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ఉన్న భాస్కరరావు మాట్లాడుతూ విద్యార్థులు తమ ప్రతిభ ద్వారా జాతీయ స్థాయిలో గెలుపొందాలని కోరారు. డైరెక్టర్ బాల భాస్కర్ మాట్లాడుతూ నిరంతర సాధన ద్వారా దేనినైన సాధించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ బి.నరేంద్ర, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్స్ రామారావు, మల్లిఖార్జున, ప్రైమరి ఇన్‌చార్జ్ సునీత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

అపోలో ఆసుపత్రిలో 'పిఒసియుఎస్' వర్క్ షాప్

నెల్లూరు: ఇండియన్ అకాడమీ ఆఫ్ పిడియాట్రిక్స్ సారథ్యంలో నిర్వహించే ఏపి పెడికాన్ –2022 కాన్ఫరెన్స్ లో భాగంగా నగరంలోని అపోలో స్పెషాలిటి హాస్పిటల్ లో వర్క్‌షాపు నిర్వహించారు. శుక్రవారం అపోలో హస్పిటల్ చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ రూప, డాక్టర్ రఫి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వర్క్ షాప్ కు రాష్ట్రంలోని పలు జిల్లాలకు చెందిన చిన్న పిల్లల వైద్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ వర్క్ షాప్ ను అపోలో హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీరాం సతీష్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ రూప, డాక్టర్ రఫీ పాయింట్ ఆఫ్ కేర్ అల్ట్రాసౌండ్ (పిఒసియుఎస్) అనే అంశంపై ప్రసంగించారు. కార్యక్రమంలో డాక్టర్లు గాయత్రీ, పరమేష్ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్లు

కెరియర్ గైడెన్స్ క్లాసులు

ప్రజాశక్తి-ఉలవపాడు: జి వి ఎస్ ఎం ప్రభుత్వ జూనియర్ కాలేజీలో హైదరాబాదు ఇంపాక్ట్ మోటివేషనల్ స్పీకర్ సీనియర్ మెంబర్ కె నాగేశ్వరరావు ఇంటర్మీడియట్ మొదటి ,ద్వితీయ సంవత్సరం విద్యార్థిని, విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ క్లాసు ఇవ్వడం జరిగింది. ఇంటర్మీడియట్ పూర్తి చేసిన తర్వాత డిగ్రీ, పీజీ లలో ఏయే కోర్సులు చేస్తే భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయి.

పేదలకు ఆహారం పంపిణీ

ప్రజాశక్తి -కందుకూరు
కందుకూరు ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ ఆప్తులైన వారి సహాయంతో కందుకూరులో ఊరిబయట నిస్సహాయులైన వద్ధులకు, వికలాంగులైన 100 మంది పేదవారిని గుర్తించి వారికి ఆహార ప్యాకెట్లు శుక్రవారం అందించడం జరిగింది. ప్రతి ఒక్కరూ తమ సామాజిక బాధ్యతగా పేదవారికి సహాయం అందిస్తే సమాజానికి ఎంతో మేలు జరుగుతుందని ఐ.ఎఫ్.సి ఫౌండేషన్‌కి సహాయ, సహకారాలు అందిస్తున్న ప్రతి ఒక్కరికీ కతజ్ఞతలు ఫౌండేషన్ సెక్రటరీ షంషేర్ తెలిపారు. చేయి,చేయి కలు పుదాం. పేదవారిని ఆదుకుందాము అనే నినాదంతో కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ సాజిద్,ట్రజరర్ హఫీజ్, ఇన్‌ఛార్జ్ అయూబ్ ఖాన్ పఠాన్, షమ్షుద్దీన్ పాల్గొన్నారు.



రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ

ప్రజాశక్తి-కందుకూరు
పట్టణంలోని జనార్ధన కాలనీ విద్యుత్ సబ్ స్టేషన్ నుంచి కోవూరు మీదుగా పందలపాడు వరకు 10 కిలోమీటర్లు బీటి రోడ్డు నిర్మాణనికి శుక్రవారం భూమి పూజ జరిగింది. సుమారు రూ.1.58 కోట్ల రూపాయలతో రోడ్డు పనులు ప్రారంభించారు. కార్యక్ర మంలో కోవూరు సర్పంచ్ ఆవుల మాద వరావు, కాంట్రాక్టర్ సూరం వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





భోజనం ప్యాకెట్లు అందజేత

ప్రజాశక్తి-కందుకూరు
ముస్లిం సోదరులు ఎంతోపవిత్రమైన రోజుగా భావించే శుక్రవారం పట్టణంలోని పేదవారికి ఆకలి తీర్చే దిశగా అడుగులు వేసి పేదవారికి భోజనం ప్యాకెట్స్ అందించారు. తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ పై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ముస్లిం మైనారిటీ పట్టణ అధ్యక్షులు ఖాదర్ బాషా, కరీముల్లా, తెలుగుదేశం పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు జియావుద్దీన్, రసూల్, నిషాద్, బాషా మొహిద్దీన్, అమాన్, కుధూస్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి-ఉలవపాడు
ఉలవపాడు గ్రామంలో సబ్ పోలీసులు శుక్రవారం షేక్. బాషా వి.కోటేశ్వరరావు అనే ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్దనున్న 22 సీసాల అక్రమ మద్యం స్వాధీనం చేసుకున్నారు. ఇరువురిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరిచినట్లు సెబ్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ డి.వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ దాడిలో ఎస్ఐ మౌలాలి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బిసిలపై వైసిపి కక్ష సాధింపు చర్యలు

ప్రజాశక్తి -కందుకూరు
వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలపై కక్ష సాధింపు చర్యలు ఎక్కువయ్యాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధు ఆరోపించారు. శుక్రవారం జరిగిన సమావేశంలో చిలకపాటి మధు మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లా రంగంపేటలో ఆత్మహత్య చేసుకున్న కోటిపల్లి కామాక్షి మతదేహాన్ని అప్పగిం చడంలో పోలీసులు వ్యవహరించిన తీరు బాధాకర మన్నారు. ఈ పాశవిక పాలనలో బిసిలకు మనుగడ కరువైందని కామాక్షి వ్యవహారంతో అర్థమైందన్నారు. వైసిపి నాయకుల ఒత్తిడితోనే కోటిపల్లి కామాక్షి మతదేహాన్ని అప్పగించడంలో పోలీసులు నిర్లక్ష్యం వహించారన్నారు. దీనిపై బీసీ నాయకులు ప్రశ్నిస్తే వారిని అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. పోలీసులు ఎవరి మెప్పు కోసం ఇలా చేస్తున్నారని చిలకపాటి మధు ప్రశ్నించారు. కామాక్షి, ఆమె కుమారుడు చనిపోయే ముందు తీసుకున్న సెల్ఫీ వీడియోలో ప్రస్తావించిన వైసీపీ నాయకులను వెంటనే అరెస్టు చేసి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. రెండు సంవత్సరాలు క్రితం అనపర్తిలో కర్రి విజయ కుమారి అనే మహిళ ఆత్మహత్య చేసుకుందని, ఆమె సూసైడ్ నోట్‌లో తన ఆత్మహత్యకు కారకులు అనపర్తి ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అని రాసి చనిపోతే ఇంతవరకు ఎటువంటి చర్యలు లేవన్నారు. కనీసం ఫోరెన్సిక్ ల్యాబ్ రిపోర్ట్ ఆమె భర్తకు ఇవ్వకుండా చేస్తున్నారని విమర్శించారు. అదే విధంగా కామాక్షి ఆత్మహత్య కేసును నిరుగార్చే ప్రయత్నం జరుగు తుందని, నిందితులను తక్షణమే శిక్షించేలా చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు. కామాక్షి కుటుం బానికి న్యాయం జరిగే వరకు తెలుగుదేశం పార్టీ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. సమావేశంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు ముచ్చు వేణు, రాష్ట్ర మేదరి సంఘం సభ్యుడు భవనాసి వెంకటేశ్వర్లు, బీసీ సాధికార సమితి నెల్లూరు పార్లమెంట్ కన్వీనర్ పసుపులేటి శ్రీను, బీసీ నాయకులు గుబ్బరబోయిన రామరాజు, గుమ్మా శివ, పతకమూరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న చిలకపాటి మధు.

25న కెవిపిఎస్ 4వ జిల్లా మహాసభలు

ప్రజాశక్తి-నెల్లూరు
ఈనెల 25వ తేదిన నగరంలో నిర్వహించనున్న కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) 4 వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ కెవిపిఎస్ కార్యాలయంలో నాయకులు కరపత్రాన్ని ఆవిష్కరించారు. శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్ర మంలో నాయకులు మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో, జిల్లాలో ఏదో ఒక చోట ప్రతినిత్యం దళితులపై దాడులు జరుగుతున్నాయన్నారు. ఈ దాడులను అరికట్టేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న అట్రాసిటీ చట్టాన్ని అధికారులు పటిష్ఠంగా అమలు చేయాలన్నారు. క్రమం తప్పకుండా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సమావేశాలు నిర్వహిం చాలని, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను ఎస్సీల అభ్యున్నతి కోసం ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలంటే ప్రతి కుటుంబానికి భూమి పంచాలని కోరుతూ, ఎస్సీలకు ప్రైవేట్ రంగ పరిశ్రమలలో రిజర్వేషన్ అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. దళితులు ఏ ప్రాంతంలో నివసిస్తున్న 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అమలు చేయాలని కోరుతూ భవిష్యత్ ప్రణాళికను రూపొందించుకు నేందు కోసం ఈనెల 25వ తేదీన నెల్లూరు టౌన్ హాల్ రీడింగ్ రూమ్ లో మహాసభ నిర్వహిస్తున్నామనానరు. జిల్లాలోని మండలాల నుంచి దళితులు పాల్గొని మహాసభను జయప్రదం చేయాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఆలూరు తిరుపాలు కోరారు.. ఈ కార్యక్రమంలో నాయకులు ఎన్ రఘురామయ్య, తల్లు సీనయ్య, గంప సుదీర్, పచ్చ కిరణ్, శేషం సుదర్శన్, బిసి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.


కరపత్రం ఆవిష్కరిస్తున్న దృశ్యం

చెకుముకి టాలెంట్ టెస్టు

ప్రజాశక్తి-నెల్లూరు
నగరంలో ని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో జనవిజ్ఞాన వేదిక నగర కమిటి ఆధ్వర్యంలో చెకుముకి సైన్సె టాలెంట్ టెస్ట్-2022 సిటి లెవల్ అనే కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా నెల్లూరు , కావలి డిప్యూటీ డిఈఓలు కె. బిక్షులు, ఎం. హరిబాబు పాల్గొని చెకుముకి సైన్సె టాలెంట్ టెస్ట్ సిటి లెవల్ ప్రశ్నా పత్రాన్ని ఆవిష్కరించారు. ఈ యొక్క టెస్ట్ లో అక్టోబర్ 28 వ తేదీన పాఠశాల స్థాయిలో ఉత్తీర్ణత సాధించిన 8,9,10 వ తరగతి ప్రైవేట్ గవర్నమెంటు హైస్కూల్ విద్యార్థి విద్యార్థులు సుమారు 300 మంది హాజరైనారు. ఈకార్యక్రమంలో విద్యార్థులకు ఉల్లా సంగా ఉత్సాహంగా ఉండేందుకు కల్చరల్ ప్రోగ్రామ్ లు బొమ్మలాట, మ్యాజిక్‌షో, పాటలు లాంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా నాయకులు మా దాల రాము, డాక్టర్ కాలేషా, నగర సీనియర్ నాయకులు డాక్టర్ శ్రీనునాయక్, అధ్యక్ష, కార్యదర్శి మోహన్ రెడ్డి, కష్ణ,, కోశాధికారి విజయకుమార్ ఉపాధ్యక్షులు విద్యాచరణ్, బాలకృష్ణ, కిషోర్, విద్యాధర్, అంకయ్య అలాగే పరీక్ష నిర్వహణ కమిటీ సభ్యులు మురళి, శిరీష, సమత విభాగం కన్వీనర్ విజయమ్మ, హైస్కూల్ టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అక్షరాస్యతపై అవగాహన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ఆత్మకూరు శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్థిక అక్షరాస్యత గురించి బట్టేపాడు, వెంకట్రావుపల్లి గ్రామాలలో అవార్డు కళాకారులు తరపున అవగాహన సదస్సు నిర్వహించారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ప్రధానమంత్రి జీవన్ సురక్ష యోజన పథకం ప్రధానమంత్రి జీవన్ జ్యోతి పథకం ఇన్సూరెన్స్ అటల్ పెన్షన్ యోజన పథకం గురించి వివరించారు. బ్యాంకులో అందిస్తున్న రుణాల గురించి తెలియజేశారు. బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాస రావు, సూపర్‌వైజర్లు జనార్ధన్‌రెడ్డి, శేషయ్య, బట్టేపాడు సిఇఒ పద్మనాభరెడ్డి, ఎన్నవాడ సిఇఒ సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుధ్యంపై సర్పంచ్ ప్రత్యేక దృష్టి



ప్రజాశక్తి-ఉదయగిరి : పంచాయతీలోని పారిశుధ్యంపై సర్పంచ్ కల్లూరు వెంకటేశ్వరరెడ్డి ప్రత్యేక దృష్టి సారించి వీధి వీధిన ఫాగ్గింగ్ చేయించారు. శుక్రవారం మండల పరిధిలోని శకునాలపల్లి గ్రామ పంచాయతీలోని అన్ని గ్రామాల్లో సర్పంచ్ కల్లూరి వెంకటేశ్వరరెడ్డి పంచాయతీ సిబ్బందితో ఫాగింగ్ చేయించారు. ప్రజారోగ్యం కోసం గ్రామ పంచాయతీలో కొన్ని రోజులుగా పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తూ ముఖ్యంగా దోమల నివారణ చర్యల్లో భాగంగా గ్రామాల్లో బ్లీచింగ్ చల్లించి, పట్టణాలలో చేపించే ఫాగింగ్‌ను పంచాయతీలోని అన్ని గ్రామాలలో వీధి వీధిన పిచికారి చేయించారు. కార్యక్రమంలో కార్యదర్శి కరీముల్లా, సిబ్బంది పాల్గొన్నారు.

పటిష్టంగా ఓటర్ల జాబితా సవరణ

ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటరుగా నమోదయ్యేలా ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని పటిష్టంగా చేపట్టాలని కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్ బాబు ఇ.ఆర్.ఒ.లను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ, పట్టభద్రుల, ఉపాధ్యాయుల నియోజక వర్గం ఓటర్ జాబితా తయారీ, ఓటుకు ఆధార్ అనుసంధానం తదితర అంశాలపై కలెక్టర్‌ఈ.ఆర్.ఒలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి పలు సూచనలు జారీచేశారు. సమావేశంలో అధికారులు పాల్గొన్నారు.

సచివాలయంలో ఎంపిడిఒ పరిశీలన

ప్రజాశక్తి-అల్లూరు : మండలంలోని బీరం గుంట సచివాలయంలో శుక్రవారం ఎంపిడిఒ శ్రీదేవి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆధార్ అప్డేట్ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా చేసుకోవాలని కోరారు. మండలంలో 2 రోజులు ఆధార్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వివరించారు. ఇస్కపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్, అల్లూరు సచివాలయం-4 ఏర్పాటు చేశామన్నారు. శనివారం అల్లూరు సచివాలయం-2 లో ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు. అలాగే సిబ్బందికి పలు సూచనలు అందజేశారు. సమస్యలతో వచ్చే ప్రజలకు అధికారులు జవాబుదారీతనంగా ఉండాలని వివరించారు. తదుపరి విద్యార్థులకు వడ్డించే మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించి అంతా బాగుందని కితాబిచ్చారు. కార్యక్రమంలో నార్త్ ఆములూరు పంచాయతీ కార్యదర్శి అనిత, పలువురు అధికారులు ఉన్నారు.

రైతులకు అందుబాటులో ఎరువులు

ప్రజాశక్తి-అల్లూరు : రైతు భరోసా కేంద్రాలలో రైతులకు పుష్కలంగా ఎరువులు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి వేణుగోపాల్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ఆర్‌బికె కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమృద్ధిగా ఎరువులు ఉన్న నేపథ్యంలో రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే మార్క్‌ఫెడ్ వద్ద ఎరువులు ఉన్నాయని తెలియజేశారు. ప్రస్తుతం బిపిటి 52 04 అనే రకం వరిని రైతులు నాటినట్లు వివరించారు. నత్రజని విపరీతంగా వాడితే అగ్గితెగులు సోకే ప్రమాదం ఉందన్నారు.

పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : పాఠశాలల పరిశుభ్రతపై ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని ప్రభుత్వం అందించిన రసాయనాలు ఎంఇఒ షేక్ మస్తాన్ వలీ అందజేశారు. శుక్రవారం ఎంఇఒ కార్యాలయంలో కార్యాలయ సిబ్బంది, సిఆర్‌పిలకు అన్ని ప్రభుత్వ పాఠశాలలకు మరుగుదొడ్లను శుభ్రం చేయడానికి ఉపయోగించే అన్ని రసాయనాలను ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సరఫరా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న టిఎంఎఫ్‌కు సంబంధించిన సామాగ్రిని ఆయాతో ప్రతిరోజు మరుగుదొడ్లు, తరగతిగదులు శుభ్రం చేయడానికి తప్పనిసరిగా ఉపయోగించాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది, సిఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో విద్యార్థులకు వక్తృత్వ పోటీలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆత్మకూరు జూనియర్ కళాశాల విద్యార్థులకు మాదకద్రవ్యాలు- దుష్పరిణామాలు అనే అంశంపై వక్తృత్వ పోటీలో నిర్వహించారు గ్రంథాలయ ఇన్‌ఛార్జ్ శ్రీనివాస రాజు తెలిపారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ ఎం.వాసు స్టూడెంట్ మోటివేటర్ వెలిశెట్టి నారాయణరావు, ఎం.వెంకటేశ్వర్లు, ఎకనామిక్స్ లెక్చరర్ టి రాజేశ్వరి కామర్స్ లెక్చరర్ జాన్ సుందర్ బాబు హిస్టరీ లెక్చరర్ హజరత్తయ్య, ఇంగ్లీష్ లెక్చరర్ మేరీ గ్రేస్ పాల్గొన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు 20వ తేదీ ముగింపు సమావేశంలో అతిథులతో బహుమతులు ప్రదానం ఉంటుందన్నారు.

ప్రజాశక్తి-సంగం : సంగం శాఖా గ్రంథాలయంలో శుక్రవారం 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా సంగం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వికాస్ పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖనం వ్యాసరచన వక్తృత్వ క్విజ్ పోటీలను నిర్వహించారు. సంగం ఆర్య వైశ్య నాయకులు అనుమోలు శెట్టి రామారావు, రాచపూడి రమేష్ బాబు, సోమిశెట్టి ప్రభాకర్, దుగ్గి వెంకటేశ్వర్లు హజరయ్యారు.

ఎస్ఐ రమేష్‌కు ఘన నివాళులు



ప్రజాశక్తి-బిట్రగుంట : నెల్లూరు దిశ పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న సబ్ ఇన్‌స్పెక్టర్ బెజ్జం రమేష్ (59) గత కొంతకాలంగా అనారోగ్యంతో చెన్నయ్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ గురువారం మరణించారు. ఆయన మృతదేహాన్ని స్వగ్రామం విక్రమారావుపేటలోని స్వగృహానికి తరలించి అంత్యక్రియలను పోలీసు లాంఛనాలతో శుక్రవారం నిర్వహించారు. అంత్యక్రియల్లో పోలీస్ ఉన్నత అధికారులు ఎఎస్‌పి హిమవతి, జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రసాద్, దిశ పోలీస్ స్టేషన్ డిఎస్‌పి నీలం సురేష్ బాబు, కావలి డిఎస్‌పి వెంకటరమణ, కావలి రూరల్ సిఐ రాజేశ్, బిట్రగుంట ఎస్ఐ చిన్న బలరామయ్య, పోలీస్ ఉన్నతాధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు డిఎస్‌పిగా కోటారెడ్డి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు నూతన డిఎస్‌పిగా ఎస్.కోటారెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ డి.ఎస్.పి.గా విధులు నిర్వహిస్తున్న వెంకటేశ్వరరావు హెడ్ క్వార్టర్‌కు బదిలీ కావడంతో ఆయన స్థానంలో ఆత్మకూరు డిఎస్‌పిగా కోటారెడ్డి వచ్చారు. **ఎంఎల్‌ఎ విక్రమ్‌రెడ్డిని కలిసిన డిఎస్‌పి :** ఆత్మకూరు నూతన డిఎస్‌పి ఎస్.కోటారెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆత్మకూరు ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

ఇన్‌ఛార్జి తహశీల్దార్‌గా సీతారామయ్య

ప్రజాశక్తి -ఉలవపాడు : ఉలవపాడు మండల ఇన్‌ఛార్జ్ తహశీల్దార్‌గా డి.సీతారామయ్య శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న షేక్ మహమ్మద్ హుస్సేన్ దీర్ఘకాలం సెలవు పెట్టడంతో ఆయన స్థానంలో కందుకూరు తహశీల్దార్‌గా పనిచేస్తున్న సీతారామయ్యను ఉలవపాడు మండల ఇన్‌ఛార్జ్ తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు.

పోర్టులో యుద్ధనౌక సందర్శన

ప్రజాశక్తి-పొదలకూరు : పట్టణంలోని శ్రీ గాయత్రి విద్యామందిర్ విద్యార్థులు శుక్రవారం కృష్ణపట్నం పోర్టు లోని యుద్ధ నౌకను సందర్శించారు. యుద్ధ నౌక విశిష్టతను గురించి తెలుసుకున్నారు. యుద్ధ నౌకకు సంబంధించిన విషయాలను అధ్యయనం కరస్పాండెంట్ చైతన్య కుమార్‌రెడ్డి విద్యార్థులకు వివరించారు.

'కిమ్స్'లో చిన్న పిల్లల డాక్టర్ల సదస్సు

ప్రజాశక్తి-నెల్లూరు : నగరంలోని కిమ్స్ వైద్యశాలలో రెండు రోజుల చిన్న పిల్లల డాక్టర్ల సదస్సు శుక్రవారం ప్రారంభించారు. మొదటి రోజు ఐఎపి, అప్పరా వ్యాధులకు సంబంధించిన వర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్క్ షాప్ లో ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ బాలచంద్ర బిడి, డాక్టర్ జి.సుధాకర్, డాక్టర్ వి.రమణారెడ్డి, డాక్టర్ సిహెచ్ కవిత పాల్గొని సభ్యులకు వివరించారు. వర్క్ షాప్ డాక్టర్ జెడి.శివప్రసాద్, వైద్యులు ఎం వి సురేష్ బాబు, బి.శ్రీనివాసరావు, ఇ.కె షోర్, టి.వి నాగరాజు, ఆకెర్‌రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించారు.

కందుకూరులో చైన్ స్నాచింగ్

ప్రజాశక్తి -కందుకూరు : పట్టణంలోని సింహాద్రి నగర్‌లో మహిళ మెడలో 8 సవర్ల బంగారు హారాన్ని శుక్రవారం గుర్తు తెలియని దొంగ లాక్కొని పరారయ్యాడు. బాధితురాలు మహిళ ఉదయం నుండి సింహాద్రి నగర్ ఏరియాలో గుర్తు తెలియని యువకుడు తిరుగుతున్నట్లు చెబుతున్నారు. మహిళ సింహాద్రి నగర్‌లో కార్యక్రమానికి రావడాన్ని గమనించి మెడలో ఉన్న చైన్ స్నాచింగ్‌కు పాల్పడారు. మహిళ అరుపులకు దుండగుడు పరారయ్యాడు.

కంట్రోల్ రూమ్‌తో మెరుగైన సేవలు

ప్రజాశక్తి-నెల్లూరు : నగర పాలక సంస్థ ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటుతో నగర వాసులకు మెరుగైన పారిశుధ్య సేవలు అందించడం సాధ్యమవుతుందని కమిషనర్ హరిత వెల్లడించారు. శుక్రవారం కార్యాలయంలో జరుగుతున్న నిర్మాణ పనులను అధికారులతో కలిసి కమిషనర్ పరిశీలించారు. ఈ పరిశీలనలో కమిషనర్ వెంట ఇంజనీరింగ్ విభాగం అధికారులు సంపత్ కుమార్, సంజయ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సేవలందించేందుకే సచివాలయ వ్యవస్థ

ప్రజాశక్తి-కొడవలూరు

గ్రామస్థాయిలో ప్రజలందరికీ ప్రభుత్వ సేవలు చేరువ చేయడానికి గ్రామ సచివాలయ వ్యవస్థ ఎంతగానో తోడ్పడుతుందని జిల్లా కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు పేర్కొన్నారు. మండలంలోని నార్త్ రాజుపాలెం, యల్లాయపాలెం గ్రామాల్లో ఒక్కొక్కటి రూ.40 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ సచివాలయాల నూతన భవనాలను రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్ రావు, ఎంఎల్‌ఎ నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డిలతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. తొలుత ఆయా గ్రామాల్లో ప్రవేశించినప్పుడు ముఖ్య అతిథులకు మేళతాళాలతో, పూలు వెదజల్లుతూ గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజ్యసభ సభ్యులు, శాసనసభ్యులు సచివాలయాల ప్రాంగణాల్లో మొక్కలు నాటారు. అనంతరం నార్త్ రాజుపాలెంలో 16 స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ.2కోట్ల బ్యాంకు లింకేజీ రుణాల మెగా చెక్కును జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం గ్రామ సచివాలయాల వ్యవస్థతో సాధ్యమవుతుందన్నారు. ప్రతి గ్రామంలో



సచివాలయాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ చక్రధర్‌బాబు

సర్పంచ్ నేతృత్వంలో 12 మంది సచివాలయ సిబ్బందిని సమన్వయం చేసుకొని ప్రజలకు గ్రామస్థాయిలోనే మెరుగైన సేవలను అందిస్తున్నారన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలన్నీ కూడా లబ్ధిదారులకు నేరుగా చేరవేయడం శుభ పరిణామమన్నారు. దేశంలో మరెక్కడా లేనివిధంగా సుపరిపాలన వ్యవస్థను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో సాహసోపేతంగా తీసుకొచ్చారని ప్రశంసించారు. రాష్ట్రంలోనే అత్యధికంగా జిల్లాలో 1837 భవనాల నిర్మాణం కోసం రూ.463 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ భవనాలన్నీ ఉపాధి హామీ పథకం కింద గ్రామస్థాయిలోనే పని కల్పించడం వల్ల గ్రామాల పరిపుష్టికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కోవిడ్ సమయంలో పనులు లేక తిరిగి వచ్చిన వలస కూలీలకు ముమ్మరంగా జరుగుతున్న ఇటువంటి భవనాల నిర్మాణం వల్ల స్థానికంగానే వారికి ఉపాధి అవకాశాలు లభించాయన్నారు. అంతేకాకుండా జిల్లాల్లో పెద్ద ఎత్తున ఇళ్ల నిర్మాణ కార్యక్రమం జరుగుతోందని జిల్లాకు 58,070 ఇల్లు మంజూరై వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయన్నారు. డిసెంబర్‌లో అన్ని నియోజకవర్గాల్లోనూ మెగా గృహప్రవేశాల మేళా నిర్వహించాలని ముఖ్యమంత్రి ఆదేశించారని తెలిపారు. ఈ లక్ష్యాన్ని సాధించడానికి ప్రజా ప్రతినిధులందరూ సహకరించాలని కోరారు. కోవూరు నియోజకవర్గంలో ఇప్పటికే 30 భవనాల నిర్మాణం పూర్తి చేశారు. వచ్చే సంవత్సరానికి అన్ని కార్యాలయ భవనాలు నిర్మాణం పూర్తయి నూతన భవనాల నుండి ప్రజలకు సేవలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆప్కాబ్ ఛైర్మన్ కొండూరు అనిల్‌బాబు, డిసిఎంఎస్ ఛైర్మన్ వీరి చలపతిరావు, జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్ బాబు రెడ్డి, కావలి ఆర్‌డిఒ శీనా నాయక్, డిపిఒ ధనలక్ష్మి, విజయ డెయిరీ ఛైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, ఎంపిపి గాలి జ్యోతి, జెడ్‌పిటిసి పి.సరోజినమ్మ, ఎంపిడిఒ సుబ్రహ్మణ్యం, తహశీల్దార్ రమాదేవి, సర్పంచులు బి.సుప్రియ కె.కృష్ణమ్మ, సచివాలయ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

గిరిజన కాలనీకి పొంచి ఉన్న ప్రమాదం

ప్రజాశక్తి-కావలి



గిరిజనులను పరామర్శిస్తున్న సిపిఎం నాయకులు

పట్టణంలోని 6వ వార్డు కొనదిన్నె గిరిజన కాలనీ సమీపంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు తమ లే అవుట్లకు చుట్టూ గోడలు నిర్మిస్తున్నందున కాలనీలో వర్షపు నీరు పోయే వసతి లేక పోవడంతో గిరిజనుల నివాసాలు నీట మునిగే ప్రమాదం పొంచి ఉందని సిపిఎం నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం పట్టణ సిపిఎం నాయకులు ఈ కాలనీని సందర్శించి, ఇటీవల కురిసిన భారీ వర్షాలతో ఇబ్బందులకు గురైన గిరిజనులతో మాట్లాడారు. వారి వద్ద నుండి విషయాలను అడిగి తెలుసుకున్నారు. అక్కడ గిరిజనులు మాట్లాడుతూ ఎప్పుడూ లేని విధంగా ఈ సంవత్సరం కురిసిన వర్షాలకు వీధులన్నీ నిండి ఇళ్ల ల్లోకి నీరు వచ్చినట్లు తెలిపారు. దీనివల్ల చాలా ఇబ్బందులకు గురయ్యామని నీళ్ల రావడానికి కారణం కాలనీ చుట్టూ పెద్దపెద్ద ప్రహరీ గోడలు కట్టినందు వల్ల నీళ్లు బయటకు వెళ్లకుండా లోపలే నిలబడి ఇళ్లల్లోకి నీళ్లు వచ్చినట్లు ఆరోపించారు. ఎప్పుడూ ఇలాంటి ఇబ్బందులు పడ లేదని, ఇప్పుడు ఇబ్బందులు పడవలసి వస్తుందన్నారు. ఈ రియల్ ఎస్టేట్ వల్లే ఇబ్బందులకు గురవుతున్నామని వారి ఆవేదనను సిపిఎం నాయకులకు తెలిపారు. సిపిఎం నాయకులు పసుపులేటి పెంచలయ్య, ఎర్రంశెట్టి కృష్ణమోహన్, జి.మధుసూదన్‌రావు, రాకేష్ మాట్లాడుతూ ఇది చాలా అన్యాయం అని, కాలనీ చుట్టూ కొంతమంది అధికార పార్టీ నాయకులు రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేయడం వల్ల కాలనీ ఆనుకొని పెద్దపెద్ద ప్రహరీ గోడలు నిర్మించడం వల్ల వర్షపు నీరు బయటకు పోనందున ఈ పరిస్థితి వచ్చిందన్నారు. రాబోవు రోజులలో ఇంకా ఈ కాలనీ ప్రమాదంలో పడే పరిస్థితి ఉన్నదన్నారు. ప్రభుత్వ అధికారులు దీన్ని పరిశీలించి గిరిజనులకు న్యాయం చేయాలని సిపిఎం నాయకులు కోరారు. గిరిజనులకు న్యాయం జరిగేందుకు వారికి అండగా నిలబడతామని తెలిపారు.

పేకాట స్థావరంపై పోలీసులు దాడి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మండలంలోని రామస్వామిపల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారని సమాచారం మేరకు ఆత్మకూరు డిఎస్‌పి కోటారెడ్డి ఆదేశాల మేరకు ఆత్మకూరు ఎస్ఐ శివ శంకర్ రావు, సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఈ మేరకు ముగ్గురు వ్యక్తులు రూ.21,610 నగదు సీజ్ చేసినట్లు తెలిపారు. వారందరిపై కేసు నమోదు చేస్తున్నామని ఎస్ఐ శివశంకర్ రావు తెలిపారు.



నీరున్నా.. పంటవేయలేని దుస్థితి

ప్రజాశక్తి-కొడవలూరు

పూర్తీ డెల్టా ప్రాంతమైన కోవూరు నియోజకవర్గంలో పుష్కలంగా నీరు ఉన్నా రైతులు పంటవేయలేని పరిస్థితులు తీసుకొచ్చారని, వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు సంవత్సరాల్లో నియోజకవర్గాన్ని ఈ వైసిపి నాయకులు మాఫియా అడ్డాగా మార్చారని మాజీ ఎంఎల్‌ఎ పోలంరెడ్డి శ్రీనివాసులరెడ్డి అన్నారు. మండలంలోని పిఎస్ఆర్ కల్యాణమండపంలో శుక్రవారం జరిగిన నియోజకవర్గస్థాయి ఆర్‌టిఎస్ శిక్షణలో ఆయన మాట్లాడారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ మేయర్ అబ్దుల్ అజీజ్‌కి కోవూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి పోలంరెడ్డి దినేష్ రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పిసి జనార్ధన్ రెడ్డి, అబ్జర్వర్ సుధాకర్ రెడ్డి, ఎంఎల్‌సి అభ్యర్థి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, మండల కన్వీనర్ కోటంరెడ్డి అమరేంద్రరెడ్డి, నాశం ప్రసాద్, చెముకుల కృష్ణచైతన్య, చెముకుల శ్రీనివాసులు, కారకటి మల్లికార్జున, ఐదు మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం

ప్రజాశక్తి-ఉదయగిరి



మాట్లాడుతున్న సువర్ణరాజు

మాదిగల సమస్యల పరిష్కారమే తన ధ్యేయంగా ఎపి రాష్ట్ర ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులు దాసరి సువర్ణరాజు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక అరుంధతీయ వాడలో మాదిగల చైతన్య సదస్సుకు ఆయన ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. మాదిగలు ఎదురుకుంటున్న సమస్యలను అందరూ కలిసి కట్టుగా ఉన్నప్పుడే సమస్యలను సులువుగా ఎదుర్కోవచ్చన్నారు. అక్షరం అభివృద్ధి ఆత్మ గౌరవులను పెంచుతూ ప్రభుత్వం ద్వారా ఎస్‌సిలకు కావాల్సిన అభివృద్ధిని కలుగజేసే ఉన్నతమైన స్థితిలో పారిశ్రామిక వేతలుగా తీర్చిదిద్దుతానన్నారు. అనంతరం ఉదయగిరి నియోజకవర్గ అధ్యక్షులుగా నల్లిపోగు ప్రసాద్ మాదిగను ఎన్నుకున్నారు. త్వరలో మండల స్థాయి కమిటీని ఎన్నుకున్నారు. ముందుగా అంబేద్కర్ విగ్రహం నుండి అరుంధతీయపాలెం వరకు డీజే బాణా సంచారాలతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు విజయ్ కుమార్ మాదిగ, జిల్లా అధ్యక్షులు యేసుపోగు బాబు, నల్లి పోగు రాజా, నరసింహులు, పవన్, వెంకటయ్య, మనీష్, తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల చెకుముకి టాలెంట్ టెస్ట్



ప్రజాశక్తి-కోవూరు

స్థానిక జెబిఆర్ ఉన్నత పాఠశాలలో చెకుముకి సైన్స్ సంబరాలు మండల స్థాయిలో నిర్వహించారు. మండల స్థాయిలో జెబిఆర్ ఉన్నత పాఠశాల ప్రథమ శ్రేణి, ప్రయివేట్ పాఠశాలలో శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ప్రథమ స్థానంలో ఉత్తీర్ణులయ్యారు. మండల స్థాయిలో పాల్గొన్న విద్యార్థులందరికీ బహుమతులు స్నాక్స్ ఇచ్చారు. పాఠశాల ఇన్‌ఛార్జి హెచ్‌ఎం డి.రవీంద్ర బాబు, టిఎంసి కళాశాల బోటనీ లెక్చరర్ ప్రభాకర్, జెవివి రాష్ట్ర కార్యదర్శి పి.బుజ్జయ్య, జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రాములు, కోవూరు మండల ప్రధాన కార్యదర్శి ఎస్‌కె రహమతుల్లా, అధ్యక్షులు ఎం.చంద్ర మౌళి, కోశాధికారి బి.వెంకయ్య, అనీష్ పాల్గొన్నారు.



ప్రజాశక్తి-మర్రిపాడు : స్థానిక యుటిఎఫ్ భవన్‌లో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాల విద్యార్థులకు మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించారు. చెకుముకి టెస్ట్‌లో చుంచులూరు ఉన్నత పాఠశాల విద్యార్థులు మొదటి స్థానంలో గెలుపొంది జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో మర్రిపాడు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శివజ్యోతి మాట్లాడుతూ ఇలాంటి పోటీ పరీక్షలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మక శక్తులను వెలికి తీయవచ్చన్నారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి ఖాజా రహమతుల్లా, మండల అధ్యక్షులు ఎన్.సుబ్బరాయుడు, ఎంఆర్‌జి రాజేంద్ర కుమార్, యుటిఎఫ్ నాయకులు మోహన్‌ప్రసాద్, ఖాజా రసూల్, సుధాకర్, శ్రీనివాసులు, టీచర్లు మాధవరావు, చిన్నపరెడ్డి, చౌదరి, తదితరులున్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలో శుక్రవారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విద్యార్థులకు చెకుముకి పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో వికాస్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు మండల ప్రథమ స్థానాన్ని సాధించారు. గత సంవత్సరం నిర్వహించిన మండల స్థాయిలో వికాస్ విద్యార్థులు ప్రథమ స్థానంలో రాణించారు. ఈ విజయాన్ని సాధించిన విద్యార్థులకు సహకరించిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేశారు.





ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికలఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణ స్థాయి "చెకుముకి టాలెంట్ టెస్ట్" నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 20 ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలకు చెందిన టీములు పాల్గొన్నాయి. ఈ పరీక్షలో ప్రభుత్వ పాఠశాల విభాగంలో 8వ వార్డ్ మున్సిపల్ హైస్కూల్ ప్రథమ స్థానం, ఓల్డ్‌టౌన్ మున్సిపల్ హైస్కూల్ ద్వితీయ స్థానం, కావలి జిల్లాపరిషత్ బాయ్స్, హైస్కూలు తృతీయ స్థానాలను పొందాయి. ప్రయివేటు పాఠశాల విభాగంలో ఆర్.ఆర్. పబ్లిక్ స్కూల్ ప్రథమ స్థానంలోనూ, చైతన్య స్కూల్ ద్వితీయ స్థానంలోనూ, నలంద స్కూల్ తృతీయ స్థానంలోనూ నిలిచాయి. ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ బెజవాడ రవికుమార్ మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా పట్టణంలో జనవిజ్ఞానవేదిక నిరంతరం విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తుందన్నారు. ప్రధాన కార్యదర్శి గాదిరెడ్డి హరినాథ్, కోశాధికారి టి.సుబ్బరామశర్మ, జిల్లా నాయకులు ఆకుల.రమణయ్య, ఉపాధ్యక్షులు పాపిశెట్టి. జానకి రామ్, కందికట్టు నారాయణ, సహాయ కార్యద ర్శులు ఎస్‌కె.ఖాదర్ భాషా, శ్రీకర్ల.వెంకయ్య, కార్యవర్గ సభ్యురాలు సి.హెచ్.శారద, ఉపాధ్యాయులున్నారు.

ప్రజాశక్తి-కావలి : జలదంకి మండల జన విజ్ఞాన వేదిక శాఖ ఆధ్వర్యంలో స్థానిక జలదంకి జిల్లాపరిషత్ హై స్కూల్‌లో శుక్రవారం విద్యార్థుల ప్రతిభా పరిశీలనా పరీక్షను నిర్వహించారు. జలదంకి జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యా యులు కొండారెడ్డి ప్రశ్నా ప్రత్రాలను విడుదల చేశారు. ఈ పరీక్షల్లో బ్రాహ్మణక్రాక జిల్లాపరిషత్ హై స్కూల్ జట్టుకు ప్రథమ, జలదంకి జెడ్‌పి హైస్కూల్ జట్టుకు ద్వితీయ బహుమతులు వచ్చాయి. కార్యక్రమంలో జెవివి జిల్లా నాయకులు కె.కృష్ణారెడ్డి, మండల అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.చినరాములు, రమేష్, యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి జె.వి. రామారావు, మండలంలోని పాఠశాలల హెచ్‌ఎంలు, జలదంకి పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.






ప్రజాశక్తి-దగదర్తిలో : మండలంలోని దుండిగం, రామలింగాపురం, కట్టు బడిపాలెం, ఊచగుంట పాలెం, దగదర్తి జిల్లా ఉన్నత పాఠశాల విద్యార్థులకు చెకుముకి టాలెంట్ టెస్ట్‌ను స్థానిక జెక్కా వెంకయ్య విజ్ఞాన కేంద్రంలో జెవివి నాయకులు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుండిగం పాఠశాలకు చెందిన విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. జెవివి నాయకులు వంశీచరణ్, ఎస్‌కె కరిముల్లా, ఉపాధ్యాయులు సుబ్బారావు, అర్జున్‌సింగ్, సురేంద్రబాబు, నాగరాజు, జనార్ధన్, నాగిరెడ్డి, ట్రస్ట్ సభ్యులు వంటేరు సుధాకర్, మందా శీనయ్య, తదితరులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి - ఆత్మకూరు అర్బన్ : జన విజ్ఞాన వేదిక ఆత్మకూరు మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు చెకుముకి టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించారు. ఈ పరీక్షల్లో పాల్గొన్న విద్యార్థులు డిసెంబర్ 11, 12 తేదీలలో జిల్లా స్థాయిలో జరిగే చెకుముకి సైన్స్ సంబరాల్లో పాల్గొంటారు. ముఖ్య అతిథులుగా డాక్టర్ షకీలా, ఎంఇఒ నజీర్ బాషా, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ సంధాని, మాజీ కౌన్సిలర్ సురేష్ బాబు, జెవివి జిల్లా కార్యదర్శి హరికృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి మురళీకృష్ణ, మండల అధ్యక్షులు మల్లికార్జున, ఖాజావలీ, మహమద్, పెంచలయ్య, తదితరులున్నారు.

రహదారి పనులు పరిశీలన

ప్రజాశక్తి-సీతారామపురం



రికార్డులు పరిశీలిస్తున్న ప్రవీణ్ ప్రకాష్

బెంగుళూరు-కడప-విజయవాడలను కలుపుతూ చేపడుతున్న జాతీయ రహదారి నిర్మాణ పనులలో భాగంగా ఉదయగిరి అటవీ రేంజ్‌లోని సీతారామపురం అటవీ సెక్షన్ పరిధిలో రహదారి నిర్మాణం కోసం అవసరమవుతున్న అటవీ భూమిని శుక్రవారం రవాణా రహదారుల ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ తనిఖీ చేశారు. తనిఖీ సమయంలో అటవీ ప్రాంతంలో ఉన్న చెట్లు, అడవిలో ఉంటున్న వన్య ప్రాణుల గురించి ఆరా తీశారు. అదేవిధంగా అటవీ ప్రాంతంలో వీరివిగా ఉన్న ఎర్ర చందనం చెట్ల విశిష్టతను జిల్లా అటవీ శాఖాధికారి ఆర్.చంద్రశేఖర్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రకాశం జిల్లాలోని పలు మండలాల తహశీల్దార్లతో రోడ్డు విస్తరణ పనుల గురించి సమావేశం నిర్వహిస్తారని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ మాధవి సుకన్య, ఇఇ రామకృష్ణ ప్రసాద్, ఉదయగిరి అటవీ రేంజ్ అధికారి ఉమామహేశ్వరరెడ్డి, డిఇ చక్రధర్ రావు, ఎఇ నరేష్, సీతారామపురం, దుత్తలూర అటవీ సెక్షన్ అధికారులు వెంకటయ్య, శ్రీనివాసులు, అధికారులు, తదితరులున్నారు.

5న పెన్షనర్ల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-కావలి : రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం కావలి తాలూకా కమిటీ సర్వసభ్య సమావేశం డిసెంబర్ 5వ తేదీన ఉదయం 10గంటలకు జరుగుతుందని సంఘం అధ్యక్షులు ఆకుల రమణయ్య ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో సంఘ 2021-22 ఆర్థిక సంవత్సర జమా, ఖర్చుల ఆమోదం, గత సంవత్సర కాలంలో సంఘం చేపట్టిన కార్యక్రమాల సమీక్ష జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా రానున్న 3సంవత్సరాల కాలానికి నూతన కమిటీ ఎన్నిక జరుగుతుందని తెలిపారు. కావున ఈ సమావేశానికి సంఘ సభ్యులు, పెన్షనర్లందరూ హాజరు కావాలని కోరారు.

గడప గడపకు మన ప్రభుత్వం



ప్రజాశక్తి-పొదలకూరు : పొదలకూరు మేజర్ పంచాయతీలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంత్రి కాకాణి గోవర్ధన రెడ్డి కొనసాగించారు. అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. రామమందిరం వీధిలో తమ ఇంటి పెద్దబిడ్డలా మంత్రికి బారులు తీరి మేళ తాళాలు, మంగళ వాయిద్యాలతో పూలవర్షంతో, మంగళహారతులతో ప్రజలు ఆహ్వానం పలికారు. మండల ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, జడ్పిటిసి తెనాలి నిర్మలమ్మ, సర్పంచ్ మల్లిక చిట్టెమ్మ, ఉప సర్పంచ్ వాకాటి శ్రీనివాసులు రెడ్డి, నాయకులు గోగిరెడ్డి గోపాల్ రెడ్డి, మద్దిరెడ్డి రమణారెడ్డి, బచ్చల సురేష్ కుమార్ రెడ్డి, కోణం చిన్న బ్రహ్మయ్య, పి రమణారెడ్డి, సోమా భాస్కర్, తదితరులున్నారు.

జగనన్న కాలనీలు సిద్ధం

ప్రజాశక్తి-నెల్లూరు : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాలు పథకంలో పేదలందరికీ గహాలు అందించే కార్యక్రమంలో భాగంగా నిర్మిస్తున్న జగనన్న కాలనీల్లో అన్ని మౌలిక వసతులను కల్పించి, లబ్ధిదారులకు త్వరితగతిన కేటాయించాలని అధికారులను కమిషనర్ హరిత ఆదేశించారు. శుక్రవారం జగనన్న కాలనీల ప్రగతిపై అధికారులు, సచివాలయ అమెనిటీస్ కార్యదర్శులతో కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఇంచార్జ్ హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగరాజు, నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఎస్.ఈ సంపత్ కుమార్, సెక్రటరీ హేమావతి, హౌసింగ్ విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఓట్ల వెరిఫికేషన్‌లో అవకతవకలు

ప్రజాశక్తి-నెల్లూరు : శాసనమండలి ఎన్నికల ఓట్ల నమోదులో జరిగిన అక్రమాలపై, ఓట్లవెరిఫికేషన్ సందర్భంగా జరుగుతున్న లోపాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఎంఎల్‌సి ఎన్నికల ఓట్ల నమోదులో బోగస్ సర్టిఫికెట్లతో నమోదు జరిగిందని, ఉపాధ్యాయ ఓట్ల నమోదులో అధికార పార్టీ అండతో కొన్ని కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు నిబంధనలను ఉల్లంఘించి నమోదు చేశారన్నారు. ఎన్నికల కమిటీ కన్వీనర్ ఎం .మోహన్ రావు ,ఉద్యోగ సంఘాల సమన్వయ కమిటీ కన్వీనర్ ఆర్ .నగేష్ ,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు టి. దయాకర్ , ఎన్ .స్వరాజ్ బాబు ఈ ప్రతినిధి వర్గంలో ఉన్నారు.

పాలాభిషేక మహోత్సవం

ప్రజాశక్తి-పొదలకూరు : కార్తిక సోమవారం శివునికి అత్యంత ప్రీతికరమైన రోజు కనుక, ఆ పరమశివునికి పాలతో అభిషేకం చేయడం వలన సకల సంపదలు కలుగుతాయని వేద పండితులు చెబుతున్నారు. పాలాభిషేక మహోత్సవం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేస్తారు.

జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి -ఉలవపాడు : 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా సోమవారం ఉలవపాడు శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు ముగ్గుల పోటీ నిర్వహించారు. ఇందులో మొత్తం 160 మంది విద్యార్థులు పాల్గొన్నారు. 20న జరగబోయే వ్యాస రచన పోటీలో కూడా ఇదే విధంగా పాల్గొని బహుమతులు అందుకోవా లని గ్రంథపాలకుడు డి.కోటేశ్వరరావు సూచించారు.

విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి -కందుకూరు : స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ చూపారు. చెకుముకి టాలెంట్ టెస్టులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి అనురాధ, ఉపాధ్యాయులు శుక్రవారం అభినందించారు.

ఆరోగ్యకేంద్రం నిధులపై ఎంఎల్‌ఎ సమీక్ష

ప్రజాశక్తి-ఉదయగిరి : వైద్యులు ప్రజలకు అందు బాటులో ఉండి ప్రజలకు మెరుగైన సేవలందించాలని ఎంఎల్‌ఎ మేకపాటి చంద్ర శేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ప్రభుత్వ సామాజిక వైద్యశాల డెవలప్మెంట్ సొసైటీతో ఆరోగ్య కేంద్ర నిధులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం వైద్యం, విద్యపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారని ముఖ్యంగా గతంలో ఉన్న వైద్యశాలలను నేడు జగనన్న ప్రభుత్వం తీర్చిదిద్దుతుందన్నారు. వైద్యశాల డాక్టర్లు సిబ్బంది ఆయన్ను ఘనంగా సత్కరించారు. డిడిఒ డాక్టర్ మునికృష్ణ, డాక్టర్ ఠాగూర్, డాక్టర్ అనీష్ సల్మా, డాక్టర్ అనిషా, డాక్టర్ మౌనిక, మండల కన్వీనర్ భాస్కర్‌రెడ్డి, ఎంపిటిసి తిరుపతయ్య తదితరులున్నారు.